ChimataMusic.com

# చుట్టూ చెంగావి చీర కట్టాలే చిలకమ్మ..

**చిత్రం: తూరుపు వెళ్ళే రైలు (1979)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ఆరుద్ర**

**సంగీతం: S P బాలు**

---

**పల్లవి:**

చుట్టూ చెంగావి చీర కట్టాలే చిలకమ్మ..
చుట్టూ చెంగావి చీర కట్టాలే చిలకమ్మ..
బొట్టు కాటుక పెట్టి.. నే కట్టే పాటను చుట్టి..
ఆశపడే కళ్ళల్లో.. ఊసులాడు వెన్నెలబొమ్మ..

చుట్టూ చెంగావి చీర కట్టాలే చిలకమ్మ..

**చరణం 1:**

తెల్లచీరకందం.. నువ్వే తేవాలే చిట్టెమ్మా..
నల్లచీర కట్టుకున్నా.. నవ్వాలే చిన్నమ్మా..
ఎర్రచీర కట్టుకుంటే.. సందెపొద్దు నువ్వమ్మా..
పచ్చచీర కట్టుకుంటే.. పంటచేల సిరివమ్మా..

చుట్టూ చెంగావి చీర కట్టాలే చిలకమ్మ..

చరణం 2:

నేరేడుపళ్ళ రంగు.. జీరాడే కుచ్చిళ్ళు..
ఊరించే ఊహల్లో.. దోరాడే పరవళ్ళు..
వంగపండు రంగులోన.. పొంగుతాయి సొగసుల్లు..
వన్నె వన్నె చీరల్లోనా.. నీ ఒళ్ళే హరివిల్లూ..

చుట్టూ చెంగావి చీర కట్టాలే చిలకమ్మ..
బొట్టు కాటుక పెట్టి.. నే కట్టే పాటను చుట్టి..
ఆశపడే కళ్ళల్లో.. ఊసులాడు వెన్నెలబొమ్మ..

చుట్టూ చెంగావి చీర కట్టాలే చిలకమ్మ..